అతనిది
నిజమైన ప్రేమని
ఆమె
ఎలా తెలుసుకుంది?

పణతుల
పూర్ణిమ
కథ

# అయ్ లవ్ యూ

''ప్రియా''

''ఏమిటి''

''ఇంకా సంవత్సరం ఆగాలంటే, బాధగా వుంది'' ప్రియ మౌనంగా వుండిపోయింది.

''ఏమిటి పలుకవు? నాలా అనిపించటంలేదా, నీకు?'' ఆత్రుతగా అడిగాడు ప్రవీణ్.

''అమ్మో! చీకటిపడేటట్లుంది'' అప్పుడే సంధ్యపొరలు తొలగి, చీకటిరేఖలు ఆవరించటం గమనించినట్లు చెప్పింది.

''మాటమార్చకు ప్రియా! అసలు నీకు నామీద ప్రేమ వున్నదా? అని అనుమానం వస్తుంది లేకుంటే...'' ఆవేశంగా చెప్పుకుపోతున్నాడు.


''ప్లీజ్! నన్నర్థం చేసుకో ప్రవీణ్, నాన్నగారికి నామీద చాలానమ్మకం వున్నది. నేను బాగా చదివి ఈ ఎమ్మెస్సీచేసి మంచి ఉద్యోగస్తురాలినవ్వాలని. ఆ నమ్మకాన్ని వమ్ముచేయటం నావల్లకాదు నేను కూడా...''

''అంతే. నేను చెప్పేది మాత్రం వినిపించుకోవు. పెళ్లి తరువాతైనా చదువుకోవచ్చు కదా?'' బాధగా పలికాడు ప్రవీణ్.

''అది కాదు పెళ్లి తరువాత చదువుసాగదేమో అని నా భయం'' సర్దిచెప్పింది.

''నేనేమీ అంత దుర్మార్గుడ్ని కాదులే'' నిష్టూరంగా అన్నాడు.

''దీనిపై ఇంక వాదన వద్దు ప్రవీణ్. ప్లీజ్! పద చీకటిపడితే కంగారుపడతారు నాన్నగారు!'' తొందరచేసింది ప్రియ. నిట్టూర్చిలేచాడు ప్రవీణ్ . పక్షులు గూళ్లకు చేరుకుంటూ కబుర్లు చెప్పుకుంటున్నట్లుగా కలక



లారవములతో బారులుగా సాగిపోతూంటే, వల్లనిగాలులు తమవుర్ని స్పృశించి జారిపోతూంటే హాయిగా వుంది ఇరువురికి. సూరీడు నెమ్మదిగా పడమటి దిశలో కలిసిపోయి సెలఏటిపై సింధూర రేఖలు దిద్దిపోయాడు. ఆ ఆహ్లాదకరమైన దృశ్యాన్ని చూస్తూ ఆ ప్రకృతి పరచిన ప్రదేశాన్ని విడనాడనలవి కాలేదు ఆ ఇరువురికి. కాని వివేకం మరువలేకపోయింది ప్రియ.

లేవి ''బై'' వెప్పింది.

"నేను ఇంటి దగ్గర డ్రాప్‌చేయనా?" కోరాడు ప్రవీణ్. చిరునవ్వు నవ్వి "మరో మారు" అంది.

"పోనీలే, నమ్మకం కుదిరాకే తీసుకెళతా", విషాదంగా చెప్పాడు.

ఆమెను బస్టాప్ దాకా సాగనంపి స్కూటరు ఎక్కి వెళ్లిపోయాడు ప్రవీణ్.

అర్ధగంట అయినా బస్సురాకపోయేసరికి ఆటోలో ఇల్లు చేరుకుంది ప్రియ.

బయట లాన్‌లో కూర్చున్న శ్రీనివాస రావు కూతురి రాకచూసి కాస్త తేలికపడ్డాడు.

"ఏమిటమ్మా ప్రియా! కారు పంపుదామంటే ఎక్కడుంటావో కూడా నాకు తెలీదు"!

"లేదునాన్నగారూ ఫ్రెండుతో కలిసి కాస్త షాపింగుకి వెళ్ళాను. టీ తీసుకున్నారా?"

"ఆ ఇప్పుడు టీ త్రాగాలా ఏడుకావస్తుంది. తెలుసా?"

"సారీ" చెప్పి లోపలికి వెళ్లిపోయింది. శ్రీనివాసరావుగారి ఏకైక ముద్దుల సంతానం ప్రియ. కోట్లకు పడగెత్తిన ఆస్తికి వారసురాలు ప్రియ. ఉమెన్స్ కాలేజీలో ఎం.ఎస్సీ చేస్తున్నది. ఎంత ఆస్తిపరురాలైనా, నిరాడంబరంగా జీవించటానికి ఇష్టపడుతుంది ప్రియ. అందుకే తన ఆదర్శాలకి అనుగుణంగా ఎన్నికార్లు వున్నా బస్సులో ప్రయాణిస్తుంది.

ఆమెకు గ్రీటింగ్‌కార్డులు కొనటం మహా సరదా. ఎన్నో షాపులు తిరగటం అలవాటు వాటికోసం. అలాంటి వేటలోనే పరిచయమై, ఆమె హృదయాన్ని, సున్నితంగా తాకిన వ్యక్తి ప్రవీణ్. ప్రవీణ్ ఒక చిన్న కంపెనీలో 'ఎకౌంటెంట్'గా పనిచేస్తున్నాడు. అతని జీతం కేవలం పద్నాలుగు వందలు మాత్రమే.

బాల్యమంతా దారిద్ర్యంతో గడిపిన ప్రవీణ్ కు ఎంతోమంది ఆదరణతో బి.కాం. పట్టా లభించింది. నలుగురి కాళ్లావేళ్లా పడి ఈ ఉద్యోగం సంపాదించాడు.

ప్రియ అంతటి ఐశ్వర్యవంతురాలు తన ప్రేయసి కావటం తన పూర్వజన్మ సుకృతంగా భావించేవాడు ప్రవీణ్.

ప్రియ చిన్నతనంలోనే తల్లి మరణించటం వల్ల శ్రీనివాసరావు అల్లారు ముద్దుగా పెంచుకున్న పూలరెమ్మ ప్రియ.

ఆమె అంటే అతనికి పంచప్రాణాలు. ప్రియమాట వేదంగా భావిస్తాడు శ్రీనివాసరావు.

ఆమె నిర్ణయాలపట్ల ఎంత నమ్మకమంటే, తన కోట్లు విలువచేసే "ప్రియా పాకేజింగ్ ఇండస్ట్రీస్"లో ఏ చిన్న సమస్య వచ్చినా ఆమెతో చర్చిస్తాడు. అతని అనురాగాన్ని ఆప్యాయతని అంతగా అనుభవించే ప్రియని చూచి ఈర్ష్యపడే వాళ్లు అనేకం. ఆమె బాగోగులు చూచేందుకు ఒక ఆయాను ఏర్పాటుచేసినా ఆమెకంటే ఎక్కువగా ప్రియ పనులు తానే స్వయంగా చూసుకునేవాడు. ఊపిరి సలుపుకోవటానికి తీరికలేని సమయంలో కూడా ఆమె భోజనం వేళకు ఇంటికి చేరకపోతే తల్లడిల్లిపోయి, తానే స్వయంగా వెళ్ళి తీసుకువచ్చేవాడు స్కూలు నుండి.

కాని ఇరవయ్యేళ్లునిండినా ప్రియ స్వతంత్రంగా వుండాలని ఆధునిక భావాలు కలిగిన

ఆమె కోరగా, ఆమె ఇష్టానుసారంగా తిరిగే స్వతంత్రం ఇవ్వక తప్పలేదతనికి. ఎంత తాపత్రయపడ్డా బయటికి అగుపించనీయదు

ప్రియకి ప్రవీణ్ పరిచయమై సంవత్సరం కావస్తుంది. కాని తనపై అతనికి ప్రేమేనని నిర్ధారించుకున్న తరువాతే తండ్రి దృష్టికి రానివ్వాలని నిర్ణయించుకున్నది ప్రియ.

ఆ రాత్రి తన గదిలో పడుకుని, ప్రవీణ్ తొందరకు చిన్నగా నవ్వుకున్నది ప్రియ. కాని తనలోనే ఏదో తెలియని అసంతృప్తి పరచుకున్నది మనసునిండా. ఇంకా అతనిని గూర్చి చాలా వివరాలు తెలుసుకోవాలని అనుకున్నది. ఆలోచిస్తూ నిద్రలోకి జారుకున్నది ప్రియ. తండ్రివచ్చి లైటు ఆర్పి దుప్పటి కప్పి, నుదుటిపై ముద్దుపెట్టి వెళ్లటం గమనించనేలేదు.

* * * *

కెమిస్ట్రీ లాబ్‌లో ప్రాక్టికల్స్ చేస్తున్న ప్రియను అడిగింది స్నేహితురాలు రేఖ–

"నిన్న ఏమైపోయావేమిటి. ఇంటికి ఫోనుచేస్తే ఇంకా రాలేదన్నారు. ఆరింటిదాకా ఏ పార్కులో వున్నావు? పారిపోయావేమో అనుకున్నా."


"రక్షించావ్ లేచిపోయావని అనుకోలేదుగా?" నవ్వుతూ అన్నది ప్రియ. చిన్నగా ఈలవేసి ఆ అవకాశాలున్నాయా ఏమిటి?" అని అడిగింది రేఖ హుషారుగా.

"ఛీ అంత వెధవ బుర్ర ఏమీకాదు వాది. నాకు తెలీదేంటి!" కోపంగా అన్నది ప్రియ.

"ఈ సల్ఫ్యూరిక్ ఏసిడ్ మీద ఒట్టు, నాకు నీ సంగతి తెల్సులేవే. నిన్ను ప్రేమించిన ఆ దౌర్భాగ్యుడెవడా అని దీర్ఘం తీసింది రేఖ.

"పరేలే ఉన్నాడు ఒకతను. కాని నాకింకా పూర్తిగా నమ్మకం కుదరలేదు" రేఖ సాలోచనగా సమాధానం ఇచ్చింది.

ముక్కుమూసుకుని "తరువాత తీరిగ్గా ఆలోచిద్దువు తల్లీ ఆ గ్యాస్ కంపు భరించలేనుగాని, త్వరగా బయటికి రావే" అని తన



వస్తువులన్నీ ఇచ్చేసి బయటికి వచ్చింది.

నవ్వుకుంటూ తన పని ముగించి, అరగంటలో స్నేహితులిద్దరూ క్యాంటిన్‌లో కూర్చున్నారు. కూర్చుని టీ త్రాగుతూ కబుర్లలోకి దిగారు.

"ఏయ్ చెప్పటం మరిచాను. వచ్చే ఆగస్టు, అంటే రెండునెలల్లో నా పెళ్లి అరిచింది రేఖ. చుట్టూ వున్న అమ్మాయిలందరూ గుమిగూడి ప్రశ్నల వర్షం కురిపించారు.

"ఎవరితో?"

"లవ్ మ్యారేజా, లేక పెటిల్డా?"

"ఆయన నీకు తెలుసా?"

"ఎలా వుంటాడు"

"మా కార్తీక్ లాగానా?" రేఖ చలించక నిదానంగా చెప్పింది. "అవేమీ కాదు. నాకు స్వయాన బావ. గత ఇరవయ్యేళ్ళుగా వాడి మొహం చూచి మహాబోరైపోతుంటే నే చచ్చేవరకు నాతోనే వుంటానన్నాడు ఆ ప్రబుద్ధుడు. ఏమిటో లైఫ్! ఒక్క ప్రేమలేదు. దోమలేదు.

అలాగే వుంటాడు ఆర్మీలో నుండి పారిపోయి వచ్చిన జవానులాగా" విరక్తిగా చెప్పింది రేఖ.

స్నేహితులంతా నీరసపడిపోయారు.

"అంత పెద్ద విషయాన్ని ఎలా మరిచావే అసలు" ఆశ్చర్యంగా అడిగింది ప్రియ.

'ఆ! ఎప్పుడు పేలుస్తాదు ఈ బాంబు అని తెగ ఎక్స్‌పెక్ట్‌చేసా. ఇప్పుడు హైరానపడి ఏమిలాభం. నిన్న సాయంత్రమే తెలిసింది. నీతో ఆ విషయమే చెప్పాలని ఫోనుచేసా. ఇంతకీ నీసంగతి చెప్పనేలేదు? 'కుతూహలంగా అడిగింది రేఖ.

ప్రియ ప్రవీణ్ సంగతి చెప్పింది అతను తొందరచేసిన విషయంతో సహా.

"ఏదీ పాలుపోవటంలేదు. రేఖ! ఏదో సందేహంగా వున్నది" చెప్పింది ప్రియ.

"నాకంటే నీవే ఆలోచిస్తావు ప్రియా! నీవే బాగా ఆలోచించి అడుగెయ్యి"

ఇద్దరు మౌనంగా టీ త్రాగారు. బస్టాపు వైపు నడుస్తూ వుంటే చెప్పింది ప్రియ.

"ఒక మంచి ఐడియా వచ్చింది" అంతా విన్న రేఖకి హుషారు పెరిగింది. పరిపరివిధాల దాన్ని గూర్చి చర్చించుకొని ఎవరి ఇళ్లకు వాళ్లు విడిపోయారు.

* * * *

ప్రవీణ్ చేతిలోని కాయితాన్ని పదిలంగా మడిచి చెప్పాడు. "ఎంత మధురమైన భావన ప్రియా నీది" ఇంత గొప్ప భావుకత నీలోవున్నదని తెలుసుకోలేదు సుమా!" నీవు నా గురించి చాలా తెలుసుకోవాలి ప్రవీణ్ .

చిరునవ్వుతో జవాబిచ్చింది ప్రియ. ఆ మడతని జేబులో పెట్టుకుని చెప్పాడు. "మనసు బాగాలేనప్పుడు, ఒంటరిగా వున్నప్పుడు, నిద్ర పట్టనప్పుడు చదువుకుంటూ నిన్ను తల్చుకుంటూ, సరేనా?" మందహాసం చేసి చెప్పింది ప్రియ.

కాని నీవు నాకో ప్రమాణం చేయాలి. ప్రశ్నార్థకంగా చూచాడు.

"ఈ కాగితంపైన నే వ్రాసింది ఎవ్వరికి ఈ జన్మలో చూపనని" అడిగింది ప్రియ.

"నన్ను ఇంకా శంకిస్తున్నావా ప్రియా! నేనిన్నటికీ అంత మూర్ఖుడ్ని కాలేను. నీ ప్రేమని నా హృదయంలో దాచుకుంటూ ఆతృతగా చెప్పాడు. ప్రియ సంతృప్తిగా

చూచి వెళ్లొస్తానని చెప్పి ఇంటికి బయలుదేరింది. ప్రవీణ్ ఆ పదాలని మననం చేసుకుంటూ చిరునవ్వుతో ఇంటికి వెళ్లాడు.

ఆ ఉదయం ప్రవీణ్ కి చాలా చిరాగ్గావుంది. ప్రియ వారం రోజుల క్రితమే బెంగుళూరులో వాళ్ల పిన్ని ఇంటికి వెడతాని చెప్పింది. నాలుగురోజుల్లో వస్తానని వచ్చాక ఫోను చేస్తానని చెప్పిన ప్రియ ఇంతవరకు ఫోను చేయలేదు. చివరికి నిన్న సాయంత్రం ఫోను చేస్తే ప్రియ బయటికి వెళ్లిందని చెప్పాడు నౌకరు. వచ్చి కూడా ప్రియ ఫోను చేయనందుకు కోపం వచ్చింది అతనికి. కొద్దిసేపు సీట్లో అసహనంగా కదిలి చివరికి ఎం.డి లేదని నిర్ధారించుకొని అతని గదిలో నుండి ఫోనుచేసాడు.

"ప్రియ ఇంట్లోలేదా?" అసహనంగా అడిగాడు ప్రవీణ్.

"ఉండండి పిలుస్తాను" అని చెప్పిన నౌకరు సుమారు పదినిమిషాల తరువాత ఫోన్‌లోకి వచ్చాడు.

"అమ్మాయిగారికి తల పోటు ఎవ్వరితో మాట్లాడనంటున్నదండి" చెప్పాడు నౌకరు

చిర్రెత్తింది ప్రవీణ్‌కు. అయినా తమాయించుకుని చెప్పాడు. "నేను ప్రవీణ్‌ని అని చెప్పు" కొద్దినిమిషాల తరువాత చెప్పాడు నౌకరు. అయినా సరే నంటుందండి వీల్లేదని చెప్పమన్నారు"

ఖంగుతిన్నాడు ప్రవీణ్ 'డామిట్' అనకుండా వుండలేకపోయాడు. రిసీవరు క్రెడిల్ కేసి కొట్టాడు. అసహనంగా ఒక సిగరెట్ వెలిగించి రెండు దమ్ములు లాగి దాన్ని నేలకేసి కొట్టాడు.

ప్రియ కాలేజీకి వెళ్ళాలని నిర్ణయించుకున్నాడు. వెంటనే మేనేజర్ చేత సెలవు సగంపూటకి అతికష్టం మీద ఇప్పించుకున్నాడు.

"ఈ మధ్య నీ అశ్రద్ధ మీద చాలా కంప్లైంట్లు వచ్చాయి. రెగ్యులర్‌గానైనా రావటం మానకు" హెచ్చరించాడు మేనేజర్. ప్రవీణ్‌కి చిరాకు పెరిగిపోయింది. ప్రియని కాలేజీలో కూడా కలవలేకపోతే ఏమి చెయ్యాలో పాలుపోలేదతనికి.

కాలేజీ గేటు దగ్గర స్కూటరు ఆపి ఎదురుచూచాడు. ఒక అమ్మాయివచ్చి అడిగింది. "ఎక్స్‌క్యూజ్‌మి, కెన్‌ఐ హెల్ప్ యూ?"

ప్రవీణ్ కాస్త బెట్టుగా "ప్రియా ప్రథం ఎం.ఎస్సీ మీకు తెలుసా? ఐ హావ్ కమ్ టు



## ఆపరేషన్

"ఆపరేషన్ అంటే ఏమిటో చెప్పు!" సైన్స్ టీచర్ అడిగింది అనసూయని!

"డాక్టర్‌కు ఆపరేషన్ గంటసేపు పని — రోగి మాత్రం కనీసం సంవత్సరంపాటు దానిగురించి అందరితోనూ చెప్తూనే ఉంటాడు!" బదులిచ్చింది అనసూయ.

-జోకర్ (హైదరాబాద్)

సీ హార్'' అడిగాడు. ఆ అమ్మాయి వెంటనే చెప్పింది.

''యూమీన్ ప్రియా శ్రీనివాసరావుక దూ ఓహ్! షీఈజ్ మై క్లాస్ మేట్‌కాని వారం రోజులుగా రావటంలేదండి. ఆమె పెళ్లి అని విన్నాము. మీ పేరు...''

ప్రవీణ్ ఆ షాక్‌లో నుండి తేరుకోలేకపోయాడు. తనకు తెలియకుండా ప్రియకి పెళ్లి కూడా నిర్ణయించారు. ఆ అమ్మాయి చిన్నగా దగ్గింది.

ఈ లోకంలోకి వచ్చాడు ప్రవీణ్.

''నా పేరు ప్రవీణ్, ప్రవీణ్‌కుమార్ యాదవ్''

''ఓ మీరేనా మీ కోసం ఒక లెటర్ ఇచ్చిందండీ ప్రియ. నేను ఆమె స్నేహితురాలు మాధురిని'' అని అతనికో కవరు అందించింది.

ఒక చిరునవ్వు పులుముకుని అందుకొని వచ్చాడు ప్రవీణ్.

అతను స్కూటర్‌పై వెళ్లిపోయాక మాధురి పరుగున కాంటీన్‌కి వెళ్లి ఈ వార్త ప్రియకి, తదితర స్నేహబృందానికి అందించింది.

''అందగాడా'' అన్న మాధురితో ఏకీభవించింది ప్రియ.

కాని ఎలాంటి వాడో తేలిపోవాలి ఇప్పుడు అన్నది సాలోచనగా ప్రియ.

ప్రవీణ్ గదికి ఏ స్థితిలో చేరుకున్నాడో కూడా తెలీదు. ముందుగా కవరు విప్పాడు. అందులోనుంచి తాను కానుకగా ఇచ్చిన వెండి గొలుసు జారిపడింది. దాన్ని తీసి పక్కనపెట్టి కొన్ని కాగితాలు ఒక కార్డు తీసాడు.

గులాబి రంగు కార్డుపై సువర్ణాక్షరాలతో మెరిసిపోతున్నది ప్రియ పేరు. ప్రియ తన పెళ్లికి ఆహ్వానిస్తున్నట్లుగా వ్రాసి, అందులో తన పెళ్లి ''మనోహర్'' అనే వ్యక్తితో అని అర్థం వచ్చేటట్లు వ్రాసింది. కార్డు అడుగున ప్రియ పేరు ఎంతో పొందికగా అమర్చిన అక్షరాలతో మెరుస్తున్నది.

ప్రవీణ్ కంపించిపోయాడు. 'మనోహర్' పేరు చదివి మరొక కాగితంలో ప్రియ వ్రాసిన ఉత్తరం కనిపించి తీసి చదవసాగాడు:

ప్రవీణ్,

క్షమించాలి నీవు. ఎంతో మథనపడి ఈ పనిచేసాను. మా నాన్నగారికి నేను సుఖపడటం చాలా ఇష్టం. నీవు కేవలం పద్నాలుగువందల జీతంతో నన్ను పోషించగలిగినా పరదాలన్నీ తీర్చగలవన్నది కల్ల. అందుకే నేనీ నిర్ణయం తీసుకున్నా. మనోహర్ ఇంజనీర్. ఫారిన్‌లో ఎం.బియ్యే చేశాడు. మా నాన్నగారి స్నేహితుని కొడుకు. మొన్నీమధ్యే ఇండియా వచ్చి ఇండస్ట్రీ పెట్టాలని చూస్తున్నాడు. అతనితో నా జీవితం సుఖమయమం సాగిస్తుందని భావిస్తున్నాను. ఎన్ని ఆదర్శ భావాలు వున్నా అవి జీవితానికి వర్తించవని తెలుసుకున్నా. నాపై నీ ప్రేమ ఎలాంటిదో నాకు తెలుసు. నేను సుఖంగా వుండాలని కోరుకుంటే తప్పక నా పెళ్లికిరా. మరో విషయం. దయచేసి నీ ఉత్తరాలు కాని, మా వాళ్ల కంట పడకుండా చూడు. నీ మీద నమ్మకం లేక కాదు. కాని పొరపాట్లు మానవ సహజం అని. నీ మనస్సు నొప్పిస్తే క్షమించు.

సదా నీ బాగుకోరే,

ప్రియ.

'బాగు' కసిగా పళ్లు కొరికాడు ప్రవీణ్. తన స్వప్న సౌధం కూలిపోతుంటే తాను చేతులు కట్టుకొని చూస్తూ వుంటాడని ప్రియ ఆశించటం నిజంగానేరం. తనకీ కోరికలు వుంటాయి. జీవితంలో ఆశలు వుంటాయి. చూస్తూ చూస్తూ చేతికి చిక్కిన బంగారు పిచ్చుక తప్పించుకుపోతూంటే తానొక అసమర్థుడిలా కూర్చోవటం ప్రవీణ్ చేతకాలేదు.

ఎన్ని కలలు కన్నాడు ప్రియతో తన పెళ్లి గూర్చి. అందుకే ఉద్యోగాన్ని కాస్త నిర్లక్ష్యం చేశాడు. ఎటూ ప్రియ వెనుక కోట్లకొద్ది ఆస్తివున్నది. ఆమె ఏకైక వారసురాలు. అన్నీ తనకు అనుకూలిస్తే ప్రియను పెళ్లాడి ఈ ఉన్న చిన్న ఉద్యోగం మాని శ్రీనివాసరావు ఫ్యాక్టరీని మేనేజ్ చేద్దామని అనుకున్నాడు. మొదట ప్రియ పరిచయమైతే ఆమె అందానికి ఆకర్షితుడయ్యాడు. తరువాత పక్కింటి రాఘవ చెప్పాడు. తన చెల్లెలు ఉష కాలేజీలోనే చదువుతున్నది. తరగని ఆస్తికి వారసురాలని. అందుకే ఆమె స్నేహంలో మరింత ఆసక్తి చూపాడు.

తాను స్వతహాగా దుర్మార్గుడు కాకపోయినా ఎవరో మహానుభావుడు చెప్పినట్లు డబ్బెవడికి చేదు? కోరి వచ్చిన అవకాశాన్ని జారవిడిచేంత మూర్ఖుడు కాలేకపోయాడు ప్రవీణ్. అయినా పెళ్లి తరువాత ఆమెను పువ్వుల్లో పెట్టుకు చూచుకునేందుకు నిర్ణయించుకున్నాడు ప్రవీణ్. కాని తన కలలన్నీ కరిగిపోవటం భరించరాని బాధను కలిగించింది అతనికి.

ఆవేశంగా ఆమె ఉత్తరాలన్నీ తీసుకుని ఆమె ఇంటికి వెళ్లాడు. కాని అంతలోనే వివేకం అడ్డుపడింది. ఎంతగా ప్రేమించింది ఆ అమ్మాయి తనను. నిష్కల్మషంగా ఇష్టపడింది. తన ప్రేమను నమ్మి తన హృదయంలో భావాలను పదిలంగా తన వద్ద దాచుకున్నది. నిజంగానే ఆ బంగారు బొమ్మను తాను సుఖపెట్టే యోగ్యుడుకా




## కరక్కాయ వైద్యం

కరక్కాయలు అనేక వ్యాధుల్ని దూరంగా ఉంచే అద్భుత గుణాల్ని కలిగివున్నాయి. కరక్కాయ పొడిని తేనెలో కలిపి రోజూ తీసుకొంటే శ్లేషం పూర్తిగా తగ్గిపోతుంది. కరక్కాయ పొడిని మానెలో గానీ, నెయ్యిలోగానీ కలిపి శొగడ్డలకు రాస్తే త్వరగా తగ్గుతాయి. అలాగే ఒక చెంచా కరక్కాయ పొడిలో ఒక చెంచా మానె, కొద్దిగా బెల్లం కలిపి తీసికొంటే వాతం మటుమాయమవుతుంది. అయితే కరక్కాయ పొడి చేసేముందు అందులో గింజను తీసివెయ్యాలని మర్చిపోకండి. కరక్కాయ ముక్కను నోట్లో ఉంచుకొని చప్పరిస్తే దగ్గుకూడా పూర్తిగా తగ్గిపోతుంది.

—జూపిటర్

డు. అంత అల్లారుముద్దుగా పెరిగిన ఆమెను తనతో ఈ చిన్న గదుల్లో తెచ్చిపెట్టుకోవడం కష్టమైందని తెలుసు. తాను వెళ్లి వాళ్ల ఇంటల్లుడుగా వుండటం ఎంత పరువు తక్కువ? తన ఆలోచనలు ఎందుకు అంత దారుణంగా సాగాయో అని సిగ్గుపడ్డాడు ప్రవీణ్. కోరిన కన్యను చేసుకోలేకపోయిన తన దురదృష్టానికి తలపట్టుకుని కుర్చీలో కూలపడ్డాడు. తానొక వంచకుడిగా మారనందుకు సంతోషించాడు ప్రవీణ్.

* * * *

రేఖను పెళ్లి కూతురిగా చేస్తుంటే ఎదురుగా కూర్చుని ఎంతో సంబరంగా చూడసాగింది ప్రియ.

''ఏమిటి కొంపతీసి నిన్ను నువ్వు వూహించుకుంటున్నావా?'' చిలిపిగా అడిగింది రేఖ'' ఏం కాదు. పెద్ద అందరూ నీలాగేనా ఆలోచించేది. ఎదురు ప్రశ్నించింది ప్రియ.

''సరే కాని ప్లాను ఎలా సాగుతుంది?''

''అదే బాధగా వున్నది. నిజంగా ప్రేమికుడైతే ఈ పాటికి వచ్చేసి నా ఉత్తరాలన్నీ వెనక్కి ఇచ్చి వెళ్లిపోయేవాడు. కాని అలా చేయలేదంటే అతనెంత కలుషిత హృదయుడో అనిపిస్తుంది'' వేదనగా అంటున్నప్పుడు ప్రియ కళ్లలో నీటి బిందువులు నిలిచాయి.

''బాధెందుకు ప్రియా మంచివాడు కాదు కాబట్టే ఇప్పుడే తెలిసిపోయింది. లేకపోతే ఘోరం జరిగిపోయేది. బాధపడతావని చెప్పలేదు కాని మొన్న ఉష చెప్పింది. వాళ్ల అన్నయ్య స్నేహితుడట ఇతను. నీ గురించి, నీ ఆస్తిని గురించి ఎప్పుడో వాకబు చేశాడుట.'' మెల్లగా చెప్పింది రేఖ.

''నిజంగానా! ఛీ! ఎంత నయవంచకుడు. ఇలాంటి దుర్మార్గుడినా నేను అంతగా ప్రేమించింది'' పెల్లుబికింది దుఃఖం. ఏయ్, పిచ్చీ, ఎందుకంత బాధపడిపోతావు. ఒక నగను తెచ్చి దాని నాణ్యత నచ్చనప్పుడు వెనక్కి ఇచ్చేస్తాము. అంతే ఇది కూడా. ఫర్‌గెట్ ఆల్ దట్ ట్రాష్!

''అంత సులువు కాదు రేఖ. నేను మనస్ఫూర్తిగా ప్రేమించిన వ్యక్తి ఇతడు'' అంతలో గౌరీపూజకు పిలుపందగా రేఖ వెళ్లిపోవలసి వచ్చింది.

పెళ్లిసందడి మొదలవటంతో ప్రియ, మాధురి మిగిలిన స్నేహితులంతా కలిసి స్వాగతం పలకడానికి గులాబీలతో పందిరి మొదట్లో నుంచున్నారు. ఇంకా ఎక్కువమంది రాకపోవటంతో ఖబుర్లల్లోపడ్డారు అంతా. వచ్చేపోయే వారంతా ఒకసారి చూసి మళ్లీ చూపుల్ని ప్రియ మీదుగా సాగిస్తున్నారు. ప్రియ అందరిలోకి చుక్కలమధ్య చంద్రుడిలా వెలిగిపోతున్నది. నెమలిపింఛం పట్టుచీరె అంచు ఎరుపులో దాని మీద ఎరుపు పట్టుజాకెట్టు, పొడవాటి జడ ఆమె కదలికకి అనుగుణంగా సన్నటి నడుంపై నాట్యంచేస్తూంటే ముంగురులు నునులేత నుదుటితో దోబూచులాడుతున్నాయి. నూనూగు పెదాలపై చిరుమందహాసం వెలిసింది. మెడలో కెంపు నెక్లెస్ ఆమెవంటి ఛాయతో పోటీపడుతున్నట్లున్నది. చెవులకి కెంపుల జూకాలు మరింత అందాన్నిచ్చాయి.

ఆమె నవ్వినప్పుడు పలువరుస తళుక్కుమంటూంటే మళ్లీ మళ్లీ తనివితీరా చూడాలనిపించేది ఆమె అందం.

''ఏయ్! ఓ గుంపు వస్తున్నారు. ఎవరో

అరిచేసరికి అంతా చిరునవ్వులతో గులాబీలు ఆడవారికి అందించి, అందరిపై అత్తరుచల్లారు.

వున్నట్లుండి మాధురి చిన్న కేకతో "ప్రియ" అని అరిచింది.

"అదే మీ ప్రవీణ్ వస్తున్నాడు. ఇప్పుడెలా?" ప్రియకి ఏమీ తోచలేదు. ఎలాగోలా పలుకరించి కూర్చోపెట్టమని చెప్పి తానువెనుకకు తప్పుకున్నది. ప్రవీణ్ మాధురిని గుర్తుపట్టాడు. ఆమె చిరునవ్వు నవ్వితే 'హలో' చెప్పి ఏమి పలకాలో పాలుపోక దిక్కులు చూడసాగాడు.

"రండి అలా కూర్చోండి" అని ఓ కుర్చీ చూపెట్టింది. ప్రవీణ్ చేతిలో చిన్న ప్రెజెంట్‌తో వెళ్ళి కూర్చున్నాడు. ప్రియకి అంతా అయోమయంగా తోచింది. అంతలోనే ఆహ్వానితులు చాలామంది గుంపులు గుంపులుగా రావటంతో వారికి స్వాగతం పలకటంలో నిమగ్నమయ్యారు అంతా.


మాధురి వచ్చి ప్రియతో అన్నది- "ప్రియా అంత ఖంగారుపడాల్సిన అవసరం లేదు. ఏమీ ఎరగనట్లే ప్రవర్తించు అన్నీ సర్దుకుంటాయి"

ప్రియ తాత్కాలికంగా ప్రవీణ్ ఉనికిని కూడా మరువాలని ప్రయత్నించింది.

అంతలో ప్రవీణ్ అటురావటంతో మళ్లీ తప్పుకుంది. అతను సరాసరి మాధురి వద్దకు వచ్చి ఒక కవరు ఇచ్చి చెప్పాడు. "ఈ కవరు వీలు చూసుకుని ప్రియకు ఇవ్వండి. అందులో ఆమె నాకు వ్రాసిన ఉత్తరాలు ఉన్నాయి. నేనే కాల్చేసేవాడిని కాని ఆమెకు నామీద పూర్తినమ్మకం లేదని నాకు తెలుసు. అందుకే ఈ పని ఆమెనే చేయనివ్వండి" చెప్పాల్సింది అయిపోయినట్లుగా గిరుక్కున వెనుదిరిగి వెళ్లిపోసాగాడు.

క్షణకాలం తత్తరపడ్డ మాధురి వడివడిగా అతని వెంట నడిచి చేరుకున్నది. "ప్లీజ్ మీరు పెళ్లి అయిందాక వుండండి. ప్రియ బాధపడుతుంది" అన్నది.

"ఏమో నేను చూడలేనేమోననిపిస్తుందం



డి'' గాద్గదికంగా పలికాడు, నేలచూపులు చూస్తూ.

"మీ ప్రేమ మీద మీకే నమ్మకం లేదా? మీరు తప్పకుండా వుండాల్సిందే''

తల ఎత్తి 'తప్పదా' అన్నట్లు చూశాడు. ఆమె చిరునవ్వు నవ్వటంతో తిరిగి కుర్చీలో కూర్చుని పెళ్లితంతు చూడసాగాడు.

మనోహర్ ఎత్తుగా లావుగా వుంటే, పక్కన ప్రియను వూహించుకున్నాడు. జోడి కుదరనట్లు అనిపించింది. క్షణకాలం. మళ్లీ అనుకున్నాడు. తాను ఎంత తప్పుగా ఆలోచిస్తున్నాడో అందగాడు కాకపోయినా మనోహర్ తనలా దరిద్రుడు కాడు. మంచి ఆస్తిపరుడు. ప్రియను పువ్వుల్లో పెట్టి పూజించగల స్తోమత కలిగినవాడు. కాని ఆమె తండ్రి శ్రీనివాసరావు ఎవరో తెలుసుకోవాలనుకున్నాడు.

అంతలో మనోహర్ వయస్సులో వున్న కొంతమంది యువకులు అతని ముందుసీట్లల్లో చేరారు. మనోహర్ పెళ్లితంతు కానిస్తూనే వారిని చూసి చెయ్యి వూపి చిరునవ్వు నవ్వాడు. వాళ్లంతా ఒక్క క్షణం తీరిక లేకుండా కబుర్లు చెప్పుకుంటూనే వున్నారు.

"మన మధు మంచి మామనే పట్టాడు. చాలా రిచ్ ఫెలోస్'' అన్నాడు ఒకతను.

"సొంత మేనత్త కూతురురా! చిన్నప్పటి నుంచి అనుకున్నదేనట'' అందుకున్నాడు మరొకడు.

ప్రవీణ్ చెవినపడ్డ మాటలు అతనికి అసలు అర్థం కాలేదు. పెళ్లి పత్రికలో "మనోహర్ అంటే వాళ్లు మధు అంటారెందుకో! ఇంతలోనే అనుకున్నాడు అది అతని ముద్దుపేరేమోనని.

కాని ప్రియకు తనకు తెల్సి ఏ బావ వరుసలు లేవు. సంవత్సర పరిచయంలో ఒక్కసారైనా ఆమె చెప్పలేదు. అర్థం కాకపోయినా సర్దుకుని కూర్చున్నాడు.

"ఒరేయ్ ఎవ్వరా ఆ బ్యూటీ? ఎక్సెలెంట్?''

అరిచినంత పనిచేశాడు ఒక యువకుడు.

"వాకబు చేసి వస్తా్రనా'' అంటూ బయలుదేరాడు మరొక యువకుడు.

వీడొక చచ్చుగూఢచారి. ఒక చక్కని మొహాన్ని 'చెల్లాయి' అంటూ కాకాపట్టి డొంకలాగుతాడు.

"అదేంటోరా బ్యూటీలంతా అంతే 'చెల్లీ' అనగానే ఐస్‌లా కరిగిపోతారు. అవేమి ఆ ... ఏమిటో'' వేదాంతిలా పలికాడు ఓ యువకుడు. ప్రవీణ్‌కి సరదాగా అనిపించి మరింత ఆసక్తిగా వినసాగాడు.

అంతలో గూఢచారిగా వెళ్లిన యువకుడు మొహంలో వెలుగునింపుకొని మిత్రబృందాన్ని చేరాడు.

"పేరు ప్రియ. ఎం.ఎస్సీ. ఇన్ ఉమెన్స్ మధుగాడి భార్య రేఖ క్లాస్‌మేట్. ఎలా వుంది మన తడాఖా''

అందరు అతడ్ని ప్రశంసిస్తూ వుండగా ప్రవీణ్ తేరుకోలేకపోయాడు. అటు తిరిగితే గలగలనవ్వుకుంటూ ఎవరితోనో ఏదో చెప్పుకుపోతున్న ప్రియ కనిపించింది.

అంతా అయోమయంగా అనిపించి ప్రక్కనే కూర్చున్న పెద్ద మనిషిని అడిగాడు.

"ఏమండీ పెళ్లి ఎవరిది?" అని ప్రవీణ్‌ని ఎగాదిగా చూచి గోవర్ధనరావుగారి అమ్మాయి రేఖకు, రాఘవ్‌గారి అబ్బాయి మధుసూదన్‌కు. మీరెవరి తరపునా?" అనుమానంగా అడిగాడు.

ప్రవీణ్ జవాబు చెప్పేస్థితిలో లేడు. వెంటనే ఒక తెల్లకాగితం, పెన్ను జేబులో నుండి తీసి త్వరత్వరగా ఏవేవో వ్రాశాడు.

ఇంతలో పండితుడు పెళ్లికుమార్తెను తీసుకురండి అనడంతో జనం అంతా పెళ్లిలో లీనమయ్యారు. ప్రవీణ్ మాత్రం ఆ కాగితాన్ని ప్రెజెంటెంట్‌ని మాధురి చేతిలో వుంచి 'ఇది ప్రియకి ఇవ్వండి' అని వెళ్లిపోయాడు.

ఆమె వాటివైపు అయోమయంగా చూచి గుర్తించేలోగా అతడు గేటుదాటి వెళ్లిపోయాడు.

ప్రియ క్రీగంట అంతా గమనించి వచ్చింది 'ఏమిటని' మాధురి అందించినవి తీసుకుని కాగితాన్ని చదివింది మొదట.

ప్రియా—


ఎందుకు నన్నింతగా ద్వేషిస్తూ, ప్రేమిస్తున్నట్లు నటిస్తావు. నాతో ముఖాముఖీగా చెప్పివుంటే 'నాకు నీవంటే ఇష్టం లేదని' చాలా బాగుండేది. నన్నింత మనోక్షోభకు గురిచేసే దానవు కావు. ఈ వారం రోజులు ఎంతగా కుమిలిపోయానో తెలుసా?

నిజం చెప్పాలి అంటే నిన్ను నేను మొదట నీ వెనుక వున్న సంపద కోసం ప్రేమించా. నీ అందానికి ఆకర్షితుడనయ్యా. కాని రానురాను నీ స్వభావాన్ని తెలుసుకొని నీ ఆదర్శాలను ఆరాధించా. 'నా' అనేవాళ్ళు ఎవరూ లేని నాలోకంలో నీవు పట్టపురాణివనుకున్నా. నేను అర్హుణ్ని కానేమో దానికి అందని అందలాలు ఆశించటం నిజంగా నేరం. అందుకే క్షమించు. నావల్ల నీకేబాధ వుండదని హామీ ఇస్తున్నా.

"నీ"కాలేని ఈ
ప్రవీణ్

ప్రియ కళ్లు ఆనందంతో వర్షించాయి. అంతలో మాంగళ్యం తంతునానేన మంత్రాలతో రేఖ పెళ్లి జరిగిపోయింది. అతని ప్రెజెంట్ ఆ ఉత్తరాల కవరు భద్రంగా తన కార్లో పెట్టింది. ఆవేళంతా పెళ్లి హడావిడిలో హుషారుగా నిమగ్నమైంది ప్రియ.

ఆ సాయంత్రం ఇంటికి వెళ్లే దార్లో



## ట్రాన్స్‌ఫర్

"రేవంత్‌కు ఈ మధ్య చెముడు వచ్చింది కదా? ఉద్యోగం పోతుందంటావా?" వెంకట్ అడిగాడు పంకజ్‌ని!

"నీకు తెలియదా? వాడ్ని కంప్లైంట్స్ సెల్‌కు ట్రాన్స్‌ఫర్ చేసేశారు!" బదులిచ్చాడు పంకజ్.

—జోకర్ (హైదరాబాద్)

కూర్చుని కుతూహలంగా ప్రజెంట్ తెరిచిం ది. అందులో చిన్నసైజ్ పాలరాతి తాజ్ బొమ్మ. చిరునవ్వుతో దాన్ని లోపల పెట్టేసి ంది. తాను వ్రాసిన ఉత్తరాలు కూడా భద్రంగా దానిలో దాచింది.

* * * *

ఆరోజు ప్రవీణ్ కాస్త త్వరగానే ఆఫీస్ చేరుకున్నాడు. చాలా త్వర త్వరగా తన ఫైల్స్ అన్నీ క్లియర్ చేస్తున్న అతడ్ని చూచి మేనేజర్‌కి కూడా ఆశ్చర్యమేసింది. పదిన్నర ప్రాంతంలో ఎం.డి. పిలుస్తున్నాడని పిలుపు వచ్చింది.

కంప్లయింట్స్ ఎక్కువగా వెళ్లుంటాయ ని భయపడుతూ తనను రక్షించమని వెయ్యి దేవుళ్లకి మొక్కుకుంటూ వెళ్ళాడు ప్రవీణ్.

"నీ కోసం ఫోను వచ్చిందయ్యా!" తలెత్తకుండానే చెప్పాడు ఎం.డి.

ఆశ్చర్యంగా ఫోను అందుకున్నాడు ప్రవీ ణ్.

"హాయ్! తాజ్ చాలా బాగుంది" క్షణకాలం సంతోషంతో ఉక్కిరిబిక్కిరి అయ్యాడు.

తనెక్కడున్నాడో తమాయించుకుని "ఏమిటి ఇలా ఏం కావాలి...?" అడిగాడు. "నీవే! రాత్రి ఎనిమిదింటికి నాన్నగారు డిన్నర్‌కి ఇన్వైట్ చేసారు" అన్నది ప్రియ. "నాకు తీరిక లేదు" చిరుకోపం ప్రదర్శించాడు.

"అబ్బో చాలా కోపమే. అది ఎలా దించాలో నాకు తెలుసు. త్వరగా వచ్చేయ్ బై" అంటూ పెట్టేసిన ప్రియపై చిర్రెత్తిం ది ప్రవీణ్‌కి.

"థాంక్స్ సర్" చెప్పేసి తన సీట్లోకి వచ్చేశాడు. అసలు ప్రియ ఏమనుకుంటున్న ది. తన కొక మనస్సున్నదని, దానికి కొన్ని ఫీలింగ్స్ వుంటాయని గుర్తించలేదు. లేకుం టే తనని అంతగా కలవరపెట్టింది ఆ పెళ్లి పేరుతో అప్పుడు. ఇప్పుడు అర్థాంతరంగా ఫోనుచేసి రాత్రికి భోజనానికి రమ్మంది. అసలు తనకంటూ ఒక వ్యక్తిత్వం లేదనుకుం టుంది కాబోలు.

అంతలో "సర్ మీ పేరిట ఇవి ఇచ్చిపోయాడు సార్ ఒక యువకుడు. కార్ డ్రైవర్ డ్రెస్‌లో ఉన్నాడు!" అన్నాడు ఆఫీసు బాయ్.

కళ్ళు చెదిరే రీతిలో అమర్చిన పూలబొ కే అది. దానిలో ఒక చిన్న చీటీ ఉన్నది. దానిపై ప్రియ వ్రాతతో అక్షరాలు మెరుస్తు న్నాయి.

"ఐ లవ్ యూ ప్రవీణ్ — ప్రియ"

ప్రవీణ్ "హుర్రే" అని కేకపెట్టాడు. ✱

